**<u>నగర పాలక సంస్థ, గుంటూరు</u>**

**<u>పత్రికా ప్రకటన</u>**

తేది: 12-05-2025

జమ్మూ కాశ్మీర్ సరిహద్దులో యల్.ఓ.సి (లైన్ ఆఫ్ కంట్రోల్) వద్ద పాకిస్తాన్ కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన ఆర్మీ జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర గారు, యం.యల్.సి. చంద్రగిరి ఏసురత్నం గారు, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఏ.యస్ గారు.  సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో అమరుడైన ఆర్మీ జవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళి నాయక్ పాకిస్తాన్ ఆర్మీ జరిపిన డ్రోన్ మరియు షెల్లింగ్ దాడులలో మరణించుట ఎంతో బాధాకరమన్నారు.  వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాక్షించారు.

సదరు కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.